**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
**తేది : 27 జూన్, 2019.**

## చిరుద్యోగుల అక్రమ తొలగింపులు ఆపాలి.
## ఉద్యోగ భద్రత కల్పించాలి – సిపిఐ(యం)

రాష్ట్రంలో నూతనంగా కొలువు తీరిన వైఎస్సార్ సిపి ప్రభుత్వం వెంటనే స్పందించి చిరుద్యోగుల అక్రమ తొలగింపును నిలువరించి, ఉద్యోగ భద్రత కల్పించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది. మంగళ, బుధ వారాల్లో విజయవాడలోని ఎం.బి.విజ్ఞానకేంద్రంలో జరిగిన సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ సమావేశం ఈ మేరకు తీర్మానించింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో పని చేస్తున్న ఆశాలు, యానిమేటర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, వర్క్ ఇనస్పెక్టర్లు తదితర చిరుద్యోగులను అనేక జిల్లాల్లో అక్రమంగా తొలగిస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు అప్పగించడంతో ఆ కార్మికులలో తీవ్ర అసంతృప్తి నెలకొన్నది. అక్రమంగా తొలగించబడిన అనంతపురం జిల్లాకు చెందిన శశికుమార్ అనే యానిమేటర్ ఆత్మహత్య చేసుకున్నఘటన అందరి హృదయాలను కలచివేసింది.

కొన్ని రంగాల కార్మికులకు జీతాలు పెంచినందున చిరుద్యోగుల పట్ల కొత్త ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరిస్తుందని కార్మికులు భావిస్తున్న ఈ తరుణంలో వందలాది కార్మికుల అక్రమ తొలగింపుల వార్తలు అందరిలోనూ తీవ్ర అసంతృప్తిని నెలకొల్పుతోంది. తాము అధికారంలోకి వస్తే ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలు ఉండవు అని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. కానీ, క్షేత్ర స్థాయిలో అందుకు భిన్నంగా జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి ఈ అక్రమ తొలగింపులు ఆపాలని, చిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) పార్టీ కోరుతున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి